# కర్నూలు | నంద్యాల వార్త

7 జూలై 2025 | సోమవారం | పేజీలు 4


## శ్రీశైలం డ్యాంను సందర్శించిన.. విశ్రాంత చీఫ్ ఇంజనీరు





**శ్రీశైలంప్రాజెక్టు,జులై06,ప్రభాతవార్త**

శ్రీశైలం రిజర్వయర్‌ను ఆదివారంనాడు క్రస్ట్ గేట్ల నిపుణులు విశ్రాంత చీఫ్ ఇంజనీరు కన్నయ్యనాయుడు డ్యాంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వీరి వెంట డ్యాం ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి,డ్యాం ఇంజనీర్లు ఉన్నారు.ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాంకు వరద నీటి వేగం పెరుగుతుండడంతో విశ్రాంత చీఫ్ ఇంజనీరు కన్నయ్యనాయుడు డ్యాం ఇంజనీర్లను వెంటబెట్టుకోని డ్యాంకు ఉన్న క్రస్ట్‌గేట్ల పనీతీరు,నీటి వేగం,గేటు ద్వారా లీకేజి అవుతున్న నీటి పరిస్థితి తదితర అంశాలపై సమీక్షించారు.నలు చెరుగుల పరిశీలన అనంతరం ఎగువ నుండి వచ్చిచేరుతున్న నీటి చేరికలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.క్రస్ట్‌గేటు ద్వారా నీటి లికేజిపై ఎటువంటి అపాయం లేదని,రానున్న రోజుల్లో జలాశయంకు ఉన ్న క్రస్ట్‌గేట్ల మార్పుజరిగితే బాగుటుందని తెలిపారు.జలాశయంపై ప్రభుత ్వం చోరవచూపిస్తూ అవసరమైనంత మేరకు మరమత్తు పనులుకు సంబందించి నిధులు కేటాయించి పనులను వేగవంత పరచాలని చెప్పారు.అదే విధంగా డ్యాంకు ముందు బాగాన ఉన్న ప్లంజుపూల్ గుంతపై ఇప్పటికే పలు అధ్యయనాలు జరిగాయి కాబట్టి దానికి సంబందించి ప్రస్తుతానికి ఇబ్బంది ఏమి ఉండదని అన్నారు.జలాశయంకు చెప్పట్టాల్సిన మరమత్తు పనులు,భద్రతపై ఇంజనీర్లు,ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం..

**: రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**కర్నూల్ హాస్పిటల్ జూలై 6 ప్రభాతవార్త :**

సీఎం చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ నాయకత్వంలోనే రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు వెళుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 45వ వార్డు అశోక్ నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో చాలామంది పింఛన్లు కట్ చేశారని ఈ విషయాన్ని ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్నట్లు చెప్పారు. సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తమ పార్టీ నాయకులమందరం భాగస్వాములై ఇంటింటికి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు చెప్పిన సమస్యలను నోట్ చేసుకొని వెంటనే వీటి పరిష్కారం కోసం తాము అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాణిక్యమ్మ, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, బూత్ ఇంచార్జులు, తదితరులు పాల్గొన్నారు.



# నల్లమలలో ఆ రెండు పెద్ద పులుల.. ఆచూకి ఎక్కడా..!?

- ఒక పులి ఉచ్చు మెడకు వేసుకోని ట్రాప్ కెమెరాలలో అదృశ్యం
- మరో పులి ఆనారోగ్యంతో జనసంచారంలో తిరిగి అడవిలోకి..
- అటవీశాఖ రహస్య నివేదికలో ఆ రెండు పెద్దపులులు ఏమవుతున్నాయి
- శ్రీశైలం రేంజ్‌లో టి 82 పెద్దపులి, నాగులూటి రేంజ్‌లో టి 132 పెద్దపులి
- నల్లమలలో వైరస్‌తో విల..విలలాడుతున్న వన్యమృగాలు..?
- అటవీశాఖ అధికారులపై అగ్రహం వ్యక్తం చేస్తున్న వన్య ప్రేమికులు





**నల్లమల రారాజుకు దిన దిన గండం ఉటుంది నల్లమల అటవీ ప్రాంతంలోని పెద్దపులుల అభయారణ్యంలో ఎన్ఎస్‌టిఆర్ పరిధిలోని రెండు పెద్దపులుల ఆచూకి నేటికి దొరకడం లేదు. ఆ రెండు పెద్దపులులు ఏమైయ్యాయి. అనే విషయం అటవీశాఖలో చర్చనీయాంశంగా మారింది. మరో వైపు నల్లమలలో వన్యమృగాలు వైరస్‌తో విలవిలాడుతూ మృత్యుఘోష పడుతున్నాయి. అనే విషయాన్ని అటవీశాఖ అధికారులు రహస్యంగా దాచి ఉంచారా..? వన్యప్రాని ప్రేమికులు అటవీశాఖ అధికారులపై అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. రిస్క్యూ టీమ్‌తో గాలింపు చర్యలు చేపట్టిన ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసిన ఒక కెమెరాలో కూడా ఆ పులుల ఆచూకి కనిపంచడం లేదు. అసలు ఆనారోగ్యంతో బాధపడుతూ జనసంచారంలోకి వచ్చి మళ్లీ అడవిలోకి తిరిగి వెళ్లిన ఆపులి ఏమైంది..!? మరోపులి మెడకు ఉచ్చు వేసుకోని తిరుగుతున్న దృశ్యం ట్రాప్ కెమెరాలలో గుర్తించిన అటవీశాఖ అధికారులు ప్రాణంతో కొట్టుమిటాడుతున్న ఆ పెద్దపులికి వైద్య చికిత్సలు అందించారా లేక ఈ రెండు పులులు ఏమైయ్యాయి అనే విషయంపై ప్రత్యేక కథనం..**

**ఆత్మకూరు,జూలై04,ప్రభాతవార్త:**

శ్రీశైలం – నాగార్జున సాగర్ పెద్దపులుల అభయారణ్యం పరిధిలో గత రెండు నెలల క్రితం ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో ఓ పెద్దపులి శ్రీశైలం రేంజ్‌లో జనసంచారంలోకి వచ్చిన దృశ్యాని సోషల్ మీడియాలో జోరుగా వైరల్ అయింది. ఆపులిని అటవీశాఖ అధికారులు టి82గా గుర్తించారు. ఆనారోగ్యంతో తిరుగుతూ ఆ రోజు నుంచి ఈ రోజుటి వరకు ఒక ట్రాప్ కెమెరాలో కూడా ఆ పులి ఆచూకి దొరకలేదు. అంటూ అటవీశాఖలో గుసగుసలు మొదలైయ్యాయి. రిస్క్యూ టీమ్ ఏర్పాటు చేసి అడవిలో జల్లడ పట్టి తిరిగిన వాటి ఆచూకి దొరకలేదు. ఇది మరవకముందే నాగులూటి రేంజ్‌లో గత నెల 28వతేదిన ఓ పులికి మెడకు ఉచ్చుపడిన విష యాని బైర్లూటి రేంజ్‌లో ట్రాప్ కెమెరాలో దృశ్యాని అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయం బయటికి రాకుండా అటవీశాఖ అధికారులు రహస్యంగా ఆపరేషన్ చేశారు. అయితే ఈ విషయం మీడియా వరకు రావడం జరిగింది. ట్రాప్ కెమెరాలో ప్రాణాలతో కొట్టుమిటాడుతున్న ఆ పులి టి132గా అటవీశాఖ అధికారులు గుర్తించారు. అయితే ఈ రెండు పెద్దపులులకు వెటర న్రి వైద్య సిబ్బందితో మెరుగైన చికిత్సలు అందించి పెద్దపులులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది. అయితే ఈ రెండు పులులు ఏమైయ్యాయి అనే విషయం నేటికి అటవీశాఖ అధికారులకు అంతు చిక్కడం లేదు. ప్రస్తుతం ఈ రెండు పెద్దపులులకు ట్రాప్ కెమెరాల ద్వారా గుర్తించే విదంగా అటవీశాఖ అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం...

• వివరాలు 2లో

## భక్తులతో పోటేత్తిన శ్రీశైలక్షేత్రం..!

**శ్రీశైలంప్రాజెక్టు,జులై06,ప్రభాతవార్త :**

అష్టధశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి.భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో నిండుకుంది.భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహానాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు.ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు.మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.



## మాత్రల 'మత్తు'లో.. మందుబాబులు..!

- మత్తు మాత్రలతో జీవితాలు చిత్తు..నిషా పడగలో యువత..
- నియంత్రించలేని డ్రగ్ అధికారులు

**మార్కెట్‌లో కారుచౌకగా లభిస్తున్న 'మత్తు' మాత్రలు మద్యం ప్రియులను 'చిత్తు' చేస్తున్నాయి. మందుబాబులు గంజాయి నాటుసారాకు స్వస్తి చెప్పిమెడికల్ షాపుల్లో లభిస్తున్న మాత్రలకు బానిసలవుతున్నారు. నిరక్షరాస్యులు మొదలుకొని అక్షరాస్యులు సైతం మత్తుకోసం విషగుళికలు సేవిస్తూ గమ్మత్తుగా మృత్యువును కొనితెచ్చుకొంటున్నారు. తాత్కాలికంగా ఇచ్చే నిషా పడగలో యువత కొట్టుమిట్టాడు తోంది. భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు.**



**కోసిగి, జూలై 6, ప్రభాతవార్త**

జిల్లాలో చాలా చోట్ల యువకులు మొదలుకొని వృద్దుల వరకు మెడికల్ షాపుల్లో దొరికే కడుపు నొపి ్ప మాత్రలైన 'స్పాస్మో ప్రోగ్జివన్'లను తీసుకుంటూ నిషాలో తూలుతున్నారు. ఎక్కడ చూసిన ఈ మాత్రల గురించే చర్చ జరుగుతోంది. అధిక ధరలకు మద్యం కొనలేని సతమతమవుతున్న మద్యం ప్రియులు 8 మాత్రలు ఉన్న స్టిప్ కేవలం రూ.16లకే లభిస్తుండడంతో వాటినే సేవిస్తూ రోడ్డుపక్కన స్పృహలేకుండా పడిపోతున్నారు. దీంతో వారి జీవితాలు చిత్తు అవుతున్నాయి. ఈ స్పాస్మో ప్రోగ్జివన్ మాత్రాలు గురించి డాక్టర్లు ఇలా తెలుపుతున్నారు. ఈ మాత్రలను కడుపునొప్పి విపరీతంగా వచ్చినపుడు ఉపశమనం కోసం డాక్టర్ పర్యవేక్షణలోనే వీటిని రోగులు ఉపయోగించాల్సి ఉంది. కడుపు నొప్పి తెలియకుండా ఉండేందుకు మత్తును కలిగిస్తాయని, అయితే ఈ మాత్రలలో ఆల్కహాల్ శాతం అధికంగా ఉండటంతో మత్తు కలిగిస్తుందని భావించిన యువకులు రోజుకు ఒకటి చొప్పున వినియోగిస్తున్నారు. అయితే కిక్కు తగ్గేకొద్దీ రెండు నుండి నాలుగు మాత్రలు ఒకేసారి వేసుకుంటూ మత్తులోకి జారుకుంటున్నారు. బ్రాందీ, విస్కీల కంటే మాత్రలే చౌకగా లభిస్తుండటంతో మద్యం ప్రియుల చూపు వీటిపై పడింది. దీంతో వీరి బలహీనతను ఆసరాగా చేసుకొని కొన్ని మెడికల్‌షాపులు అధిక రేట్లకు జోరుగా అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈమాత్రలతో పాటు వైట్‌నర్‌కు సంబంధించిన ఫ్లూయిడ్‌ను చేతి రుమాల్లో వేసుకొని ముక్కుతో వాసన పీలుస్తూ మత్తును తెచ్చుకుంటున్నారు. ఇవి మత్తు ఇస్తుండటంతో వాటిని సైతం విపరీతంగా వినియోగిస్తున్నారు. అయితే వీటిని నియంత్రించిల్సిన డ్రగ్స్ అధికారులు పశ్చిమ ప్రాంతం వైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఈ మాత్రలు తీసుకోవడం ద్వారా నిషాతో పాటు మలబద్ధకం, గుండెజబ్బులు, ప్రేగుల్లో చలనం లేకపోవడం, బలహీనంగా తయ్యారవుడం, కంటి చూపు మందగించడం, నరాల బలహీనతలాంటి జబ్బులు ఇలాంటి మత్తు ప్రియులకు వెంటనే సోకుతాయని వైద్యు నిపుణులు తెలుపుతున్నారు. దీంతో వారు సంవత్సరం లేక రెండు సంవత్సరాలలోపు మృత్యువాత పడే అవకాశం ఉందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ఇలాంటి మాత్రల అమ్మకాలపై దృష్టి సారించి చిత్తు అవుతున్న యువత భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బనగానపల్లెలో భక్తిశ్రద్ధలతో.. ముగిసిన మొహరం..!

- విషాద గీతాలు ఆలపిస్తు రక్తం చిందిన షియా ముస్లీంలు
- మాతం ఊరేగింపులో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు



**బనగానపల్లె, జూలై 6, ప్రభాతవార్త:**

కర్బళలో జరిగిన యుద్దంలో వీరమరణం చెంది అసువులు బాసిన మహమ్మద్ ప్రవక్త మనుమలు అయిన అసన్ వుశేన్ వారి కుటుంబీకుల మృతికి సంతాప సూచకంగా బనగానపల్లె పట్టణంలో జూన్ 27న ప్రారంభమైన మొహరం వేడుకలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్దలతో ముగిశాయి. మధ్యాహ్నం 1 గంటకు నవాబు మల్లిస ప్రార్థనల అనంతరం స్థానిక దొరకోట నుంచి ప్రారంభమైన అలంల (పీర్ల) ఊరేగింపు పోస్టాఫీసు, అస్థానం, సర్కిల్ కార్యాలయం పాత బస్టాండ్ మీదుగా బయలుదేరి జుర్రెరు గట్టున పీర్లను నీళ్ల చల్లి దట్టిలను ఒక ప్రత్యేక పేటికలో ఉంచడంతో ముగిసింది. స్థానిక నవాబు కోట నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపులో షియా తెగకు చెందిన ముస్లీంలు ఆలంల ఊరేగింపులో శోక గీతాలు అలపిస్తు యదపై చురకత్తులతో రక్తం చిందేలా కొట్టుకుంటూ మాతంఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో నవాబు వంశీకులు, నవాబ్ మీర్ ఫజల్ అలీఖాన్ ఆయన కుమారుడు మీర్ గులాం అలీఖాన్ వారి కుటుంబీకులు మాతంచేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. సాయంత్రం మొహరం వేడుకల్లో కొండపేట పెద్దపీర్ల చావిడిలో 10 రోజులుగా పూజలందుకుంటున్న అసన్ ఉశేన్ పీర్లను బీబీ ఫాతిమా పీర్లను జుర్రెరు గట్టున నిమజ్జనం చేసి దట్టిలపై నీళ్ల చల్లి ఒక పేటికలో భద్రపరచడంతో ఆఖరి ఘట్టమైన సహదత్తు వేడుకలు ముగిశాయి. మొహరం సంతాప సూచకంగా పట్టణంలో సినిమా హాళ్ల బంద్ చేశారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం బనగానపల్లెలో మొహరం వేడుకలకు రూ.10 లక్షల నిధులు కేటాయించడమే కాకుండా నవాబు వంశీకుల ఆధీనంలో వున్న ఆస్థానంలో ప్రారంభమైన ఆలంల కూర్చొబెట్టె ప్రారంభ వేడుకలు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జన్ధార్దన్‌రెడ్డి అధికార లాంఛనాలతో ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లో హిందూ ముస్లీం ఐక్యతకు ప్రతీకగా హైదరాబాద్ తరువాత అంతే ఘనంగా మాతంజరుపుకుంటూ జరిగే ఈ వేడకలను చూసేందుకు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు.



**మాతంఊరేగింపులో అంబులెన్స్ సౌకర్యం:**

మాతంఊరేగింపులో పాల్గొన్న వారికి ఆరోగ్యపరమైన ఇబ్బందులు కలిగితే సత్వర చికిత్స అందించేందుకు ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి అదేశాల మేరకు మాతంఊరేగింపులో రెండు చోట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. అలాగే అత్యవసర చికిత్స అవసరమైతే వారిని తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యం కూడ కల్పించారు.

**భారీ పోలీస్ బందోబస్తు:** మొహరం సహదత్తు ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటలు తలెత్తకుండా డోన్ డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బనగానపల్లె అర్బన్, రూరల్ సిఐలు ప్రవీణ్‌కుమార్, మంజునాధరెడ్డి, నంద్యాల సిఐ ప్రభాకర్‌రెడ్డిల పర్యవేక్షణలో బనగానపల్లె, అవుకు, నందివర్గం, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, బిటి వెంకటసుబ్బయ్య, రాజారెడ్డి, పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## పసి హృదయాలపై.. పుస్తకాల మోత..!

- బరువును మించిన బడిసంచి..
- విద్యాహక్కు చట్టం అమలుకు గట్టి చర్యలు తీసుకోవాలి..
- కేజీ విద్యకు ఐదు కేజీల పుస్తకాలు..
- పుస్తకాల మోతకు వంగుతున్న పసి నడుములు..



**"ముక్కుపచ్చలారని బాల్యం.. ఈ వయస్సు ఆనందంగా ఆహ్లాదకరంగా సాగిపోవాలి.. తరగతి గదులలో ఇష్టంగా అక్షరాలు దిద్ది, పాఠాలు చదవాలి..కానీ ప్రైవేట్ పాఠశాలల భాగ్యమా అంటూ బాల్యం భారంగా మారుతోంది..ఎదిగే చిన్నారులపై పుస్తకాల భారాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి..ఒకరకంగా హమాలీలు సంచులు మోస్తున్న విధానాలను గుర్తుకు తెస్తున్నాయి.. 8 నుంచి 10 సంవత్సరాలు లోపు విద్యార్థులు ప్రతి రోజు సగటున4 నుంచి 6 కిలోల బరువును మోస్తున్నారు.. 14 సంవత్సరాలలోపు పిల్లలు ప్రతిరోజు సగటున 6 నుంచి 10 కిలోలలోపు భారాన్ని మోస్తున్నట్టుగానిపుణులు గుర్తించారు..బాల్యం నేడు ప్రైవేట్ విద్యాసంస్థలలో బందీ అవుతోంది..కేజీ విద్యకు ఐదు కేజీల బరువును మోస్తూ తెల్లారిన వెంటనేపాఠశాలలకు పరుగులు పెడుతున్నారు..బడి వేళ అయిందంటే చాలు బడి సంచులు భుజాన వేసుకుని భారంగా నడవడం చూస్తుంటాం..పిల్లల శరీర బరువులో సంచి బరువు పది శాతం మించరాదన్న విషయాన్ని విద్యావేత్తలు పలుమార్లు సూచించినప్పటికి ప్రభుత్వాలు ఏ మాత్రం జాలిచూపడం లేదనిపిస్తోంది"..**

**కోసిగి, జూలై 6, ప్రభాతవార్త :**

పసి బాలలను ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల మోతతో భారం వేస్తున్నాయి.. ఏటేటా పుస్తకాల సంఖ్యను పెంచుతూ గొప్పలకు పోతున్నాయి.. పుస్తకాలు మోయలేక పసిబాలల నడుములు వంగి వెన్నెముకపై ప్రభావం పడుతోందని వైద్యులు చెప్పుతున్నారు.. విద్యార్థి బరువులో కేవలం పదిశాతమే బరువు మోయాల్సి ఉండగా 25 నుంచి 30 శాతం వరకు భారం మోయిస్తున్నారు.. విద్యా హక్కు చట్టం అమలు కాకపోవడంతో చిన్నారులపై భారం పడుతోంది.. నిబంధనలపై పాఠశాలల యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు అవగాహన పెంచాల్సి ఉంది.. నిబంధనలు పాటించని పాఠశాలలపైకఠినంగా వ్యవహారించాల్సి ఉంది..

**మేకపోతు గాంభీర్యలో ప్రైవేట్ పాఠశాలలు:**

ఎన్ని పుస్తకాలు, ఎన్ని నోటు పుస్తకాలు ఎక్కువగా ఉంటే తాము ఎక్కువగా చదువు చెబుతున్నట్లుగా తల్లిదండ్రులను నమ్మించేందుకు ఆయా పాఠశాలల యాజమాన్యాలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి..దీంతో రకరకాల నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు..

• వివరాలు 2లో

## భక్తిశ్రద్దలతో యాగంటి క్షేత్రానికి పాదయాత్రగా తీర్థ కలశ యాత్ర

**– ఓం నమో: ఉమా మహేశ్వరాయ నామస్మరణంతో మారుమోగిన యాగంటి రహదారులు**

**బనగానపల్లె, జూలై 6, ప్రభాతవార్త:**

తొలి ఏకాదశి పండుగను పరుస్కరించుకొని దేశం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని బనగానపల్లె మండలంలోని శ్రీఅట్టి మునిసా ్వమి దేవస్థానం నుంచి యాగంటి క్షేత్రానికి పెద్ద ఎత్తున మహిళలు తలపై తీర్థ కలశాలతో ఉంచుకొని యాగంటి శ్రీ ఉమా మహేశ్వరస్వామి దేవస్థానం వరకు తీర్థ కలశ పాదయాత్రను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆదివారం శ్రీఅటి ్ట మునిస్వామి దేవస్థానం నిర్వాహకులు విహెచ్‌పి సంఘటన కార్యదర్శి దొంత వెంకటేశ్వర్లు గీతా భజన భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తీర్థ కలశ యాత్రలో మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి తలపై తీర్థ కలశాలను ఉంచుకొని అట్టిమునిసా ్వమి ఆశ్రమం నుండి ఓ నమోఃభగవతే ఉమా మహేశ్వరాయ అంటూ శివ నామాన్ని జపిస్తు పాదయాత్రగా పట్టణంలోని సుంకులమ్మ దేవాలయం జుర్రేరు వాగు బ్రిడ్జి, ఆంజనేయస్వామి దేవాలయం, పె ట్రోల్ బంకు కూడలి యాగంటిపల్లె సాదుకొట్టం, మాదాసుల పల్లె, మీరాపురం, పాతపాడు గ్రామాల మీదుగా సుమారు 15 కిలోమీటర్ల పాదయాత్ర చేసి మధ్యాహ్నం యాగంటి క్షేత్రం చేరుకున్నారు. క్షేత్రంలో గర్భగుడిలో స్వయంబుగా వెలసిన ఆది దంపతులు విగ్రహానికి తీర్థకలశాలతో తెచ్చిన జలంతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. యాత్ర అనంతరం కలశయా త్రలో పాల్గొ న్న భక్తులకు స్థానిక శ్రీ ఉమా మహేశ్వరస్వామి నిత్యాన్నదాన స త్రం ఇతర అన్నదాన సత్రాల వారు భోజనసదుపాయాలు కల్పించారు.



# సమరశీల పోరాటాలకు కార్మిక,కర్షకులు సిద్ధం కావాలని పిలుపు

**– సిపిఐ రాష్ట్రకార్యవర్గసభ్యులు రామాంజనేయులు**




**పగిడ్యాల, జూలై 6,ప్రభాతవార్త :**
సమస్యల పరిష్కారం కోసం సమరశీలపోరాటాలకు కార్మికులు, కర్షకులు ప్రజలు సిద్ధంకావాలనీ సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు పిలుపు నిచ్చారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో మోక్షశ్వర విద్యామందిర్ పాఠశాల ఆవరణంలతో ఆదివారం సిపిఐ పగిడ్యాల మండల 2వ మహాసభ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ అధ్యక్షతన జరిగింది. ముందుగా వీరముసలయ్యగుడి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండు వరకు వెళ్లి సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి జెండాను అవిష్కరించారు. అనంతరం అక్కడనుండి మోక్షేశ్వర విద్యామందిర్ స్కూల్ వరకు ర్యాలీగావెళ్లిన అనంతరం ఏర్పాటు చేసిన 2వ మండల సిపిఐ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో మహాసభలను నిర్వహించి పెద్ద ఎత్తున ఒంగోలులో రాష్ట్రమహాసభజాతీయ స్థాయిలో చండీగడ్‌లో మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక మైన చరిత్ర వుందన్నారు. స్వాతంత్ర్యపోరాటంలో స్వాతంత్ర్యసమరయోధులు పాల్గొన్నారనీ, అదేవిధంగా పెత్తందారు లకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాడిన చంద్ర పుల్లారెడ్డి 1952లో నందికొట్కూరు నియోజవర్గం నుండి ఎంఎల్ఏగా పోటీచేసి కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీచేసిన మద్దూరు సుబ్బారెడ్డిపై విజయం సాధించారన్నారు. బీరవోలు గ్రామానికి చెందిన స్వతంత్ర సమరమోదుడు యాళ్ళూరి స్వామిరెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేశారన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారనీ, అదేవిధంగా డోన్, పత్తికొండ ప్రాంతంలో ముఠానాయకులకు, పెత్తందారులకు వ్యతిరేకంగా కోట్ల విజయభాస్కరెడ్డి, కెఈ మాదన్న అదిపత్యాన్ని వారిఆగడాలకు ఎదురొడ్డి నిలిచిన స్వామిరెడ్డి నాయకత్వంలో నక్కిరామన్న, గొవిందు కారుచీకట్లో కాంత్రిరేఖగా నిలిచారన్నారు, కర్నూలు జిల్లాలో ప్రథమంగా 1972లో స్వాతంత్ర్యసమరయోధుడైన యాళ్ళూరి స్వామిరెడ్డికి ఢీల్లీలో నాటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంది తామ్రపత్రాన్ని అందజే శారన్నారు. సిద్ధాంతానికి కట్టుబడి భుక్తి, ముక్తి విముక్తి కోసం తమ




జీవితాలను త్యాగం చేసిన త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకుని కార్మిక, కర్షకుల భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీలపోరాటాలు చేసేందుకు సిద్దం కావలసిన అవసరం ఎంతైనావుందన్నారు. అధికార టిడిపి పార్టీలో ఎంఎల్ఏ, ఎంపిల మధ్య వర్గపోరు, వారి వర్గీయులు దాడీలు చేసుకుంటున్నారనీ, అయితే ఎన్నికలలో ఇచ్చిన వాగ్దాలు అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. ఎస్సీ నియోజకవర్గాలలో రెడ్ల పెత్తనం కొనసాగుతుందనీ అన్నారు. మండల సిపిఐ 2వ మహాసభలో రాఘురామమూర్తి ప్రవేశపెట్టన తీర్మాణాలను అమోదించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య,నాగరాజు బృందం ఆలపించిన గీతాలు అందర్నిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రమేష్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి బి.పక్రుద్దీన్, నాయకులు సుంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి, నందికొట్కూరు సిపిఐ టవున్ కార్యదర్శి యం.శ్రీనివాసులు, మండలంలని వివిధగ్రాల నుండి వచ్చిన భవననిర్మాణ కార్మికులు, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదరంగం క్రీడ మేధోసంపత్తిని పెంచుతుంది

**నంద్యాల టెక్కె, జూలై 9, ప్రభాతవార్త:**



చదరంగం క్రీడ మెదడును పదును పెట్టి బాలల మేధోసంపత్తిని పెంచుతుందని డాక్టర్ జి.రవికృష్ణ పేర్కొన్నారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 23వ తేది నిర్వహించే రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఆదివారం నిర్వహించారు. నంద్యాల పట్టణం నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 13 సంవత్సరాలలోపు బాలబాలికలకు నిర్వహించిన చదరంగం పోటీలను నంద్యాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, పాఠశాల కరస్పాండెంట్ నెరవాటి కృష్ణసాయి రోహిత్, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్‌లు చెస్ బోర్డుపై పావులను కదిపి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రతతో, క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే విజయాలు లభిస్తాయన్నారు. తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు క్రీడలలో ప్రత్సహించాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, డాక్టర్ భరత్, నేషనల్ ఆర్బిటర్ సుజాత, రాజా చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేలబెలంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

**కొలిమిగుండ్ల, జూలై 6, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె సమీపంలో ఉన్న నేలబెలుంలో శ్రీబ్రమరాంభ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. అనంతపురం సరిహద్దుల్లో గల నేలబెలుం ఆలయం మూడు జిల్లాల భక్తులు పూజలునిర్వహిస్తున్నారు. ఎంతో చారిత్రిక నేపద్యం ఉన్న నేలబెలుం శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మలే ్లశ్వరస్వామికి జలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, ఇతర ప్రత్యేక పూజలు అర్చకులు రవిస్వామి ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించారు. శ్రీభ్రమరాంభదేవికి కుంకుమార్చనలు నిర్వహించారు. బందార్లపల్లె మరియు పరిసర గ్రామాల ప్రజలు ఆలయానికి అధిక సంఖ ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో ్ల పాల్గొన్నారు.

# నల్లమలలో ఆ రెండు పెద్ద పులుల.. ఆచూకి ఎక్కడా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** నల్లమలలో వన్య మృగాలకు పొంచి ఉన్న వైరస్ ప్రమాదం... ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని శ్రీశైలం రేంజ్‌లో అటవీకి సమీపంలో ఓ డంప్‌యార్డు ఉండడంతో అక్కడా రాత్రి వేళ సమయంలో వన్యమృగాలు అడవి పందులతో పాటు ఇతర జంతువులు వచ్చి అక్కడ వేసిన డంపులో చెత్త చెదారం తిని వైరస్ సోకే ప్రమాదం వన్యమృగాలకు ఉందని పలువురు వన్యప్రాని ప్రేమికులు ఆరోపిస్తున్నారు. నల్లమల అడవి ప్రాంతంలోని నాగులూటి, ఆత్మకూరు, వెలుగోడు, బైర్లూటి రేంజ్‌ల పరిధిలో పెద్దపులులకు అడవి పందులతో పాటు కూరమృగాలకు వైరస్ సోకే ప్రమాదం పొంచి ఉందని తెలుస్తుంది. ఇటివలే కాలంలో వైరస్ సోకి ఓ రేంజ్‌లో అధిక సంఖ్యలో వన్యప్రానులు మృత్యుఘోష పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అటవీలోకి ఈ వైరస్ ఎలా సోకుతుంది అనే విషయం అటవీశాఖ అధికారులకే అంతు చిక్కడం లేదు. ప్రాణాలతో విలవిలాడుతున్న పెద్దపులుల సంరక్షణ న్లలమల అటవీ ప్రాంతంలో గాలిలో దీపంలా మారిందని తెలుస్తుంది. ఆ రెండు పెద్దపులుల ఆచూకి తెలుసుకునేందుకు అటవీశాఖ అధికారులు గుర్తిస్తారా లేక గాలిలో దీపంల వదిలేస్తారా లేక పులుల సంరక్షణ చేస్తారా అనే విషయాని వేచి చూద్దాం.

# పసి హృదయాలపై.. పుస్తకాల మోత..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రవేశపెడుతున్నారు.. ఒక్కొక్క సబ్జెక్టుకు సగటున రెండు నోటు పుస్తకాలను మాత్రమే ఉపయోగించాల్సి ఉండగా అందుకు విరుద్దంగా 6 నుంచి 8 నోటు పుస్తకాలను రకరకాల పేర్లతో విద్యార్థులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటునా న్రు..ఒకవైపు వ్యాపారం కోసం, మరోవైపు తమ గొప్పల కోసం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీసుకుంటున్న ఈ చర్యలు విద్యార్థులపై భారాన్ని, తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి..ఇక ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరం లేని పుస్తకాలు, నోట్ బుక్‌లను భద్ర పర్చుకునేందుకు తరగతి గదుల్లో అల్మారాలు, రాక్‌లను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.. కానీ ఏ ఒక్క పాఠశాలలోనూ ఈ ఏర్పాట్లు లేవు.. కొన్ని పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాల్లో ఉండటంతో మోత బరువుతో మెట్లు ఎక్కుతున్న విద్యార్థులు వెన్నెముక మోకాళ్ల నొప్పులతో సతమతమవుతున్నారు.. శక్తికి మించి బరువు మోయడంతో వారి ఎదుగుదలపై కూడా తీవ్రప్రభావం పడుతోంది..

**బరువులు మోయడంలో జాగ్రత్తలు :**

విద్యార్థులు అధిక బరువులను మోస్తున్న తరుణంలో కొని ్న జాగ్రత్తలను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.. విద్యార్థులు ఒక భుజానికికాకుండా రెండు భుజాలకు తగిలించుకుని నడుం పైభాగం వరకే బ్యాగును వేలాడేలా చూసుకోవాలి.. తాము చదువుకోవడానికి, రాసుకోవడానికిఅవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను మాత్రమే వెంట తీసుకెళ్లాలి.. ఎక్కువ మందం ఉన్న పాఠ్య పుస్తకాలు వీపుకు ఆనుకునేలాబ్యాగులలో అమర్చుకోవాలి..

**అమలుకు నోచుకోని చట్టాలు :**

విద్యార్థులపై అధిక భారం మోపకూడదని విద్యాహక్కు చట్టం చెబుతున్నా అమలుకు మాత్రం నోచుకోవడం లేదు.. నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజీ విద్యార్థులు కనీసం బ్యాగులను కూడా మోయకూడదు.. 1 నుంచి ఆ పైతరగతుల విద్యార్థులు తమ శరీర బరువులో తక్కువ శాతం బరువులను మోయాలి.. ప్రతి విద్యార్థి తాము పాఠశాలలకు తీసుకెళ్లాల్సిన నోటు, పాఠ్య పుస్తకాలను గుర్తించి వాటిని మాత్రమే తక్కువ సంఖ్యలో తీసుకెళ్లాలి.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో లాకర్ల్లను లేదా, ప్రత్యేక ఏర్పాట ్లను చేసి తమ పుస్తకాలను దాచుకోవడానికి అవకాశాలు కల్పించాలి.. విద్యాహక్కుచట్టాన్ని ఉల్లంఘిస్తే పాఠశాల గుర్తింపును రద్దు చేయడంతో పాటు రూ.3 లక్షల వరకు జరిమాన విధించేలా చట్టం ఉన్నప్పటకీ ఈ చట్టాలకేతూట్లు పొడుస్తున్నారు..

# అత్యాచారానికి పాల్పడిన ఆటో డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలి

**– పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్**

**ఆదోనిలీగల్, జూలై06, ప్రభాతవార్త;**




ఆదోనిలో విద్యార్థినిపై అత్యాచారం చేసిన ఆటో డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అఖండ, ఏఐఎస్ఎఫ్ మండల కోశాధికారి శేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎమ్మిగ నూరు సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత శనివారం రోజున ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న మైనర్ విద్యార్థినిపై అత్యాచారం చేసిన ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. మున్ముందు ఇలంటి ఘటనలు జరగకుండా పోలీసుశాఖ గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థినీలు, మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, మహిళా విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మొహారం వేడుకలలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు

**నందికొట్కూరు, జూలై 6, ప్రభాతవార్త :**



నియోజకవర్గ పరిధిలోని బన్నూరు, దామగట్ల గ్రామాలలో అత్యంత వైభవంగా జరుగుతున్న మొహారం వేడుకలలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యాక్షులు నాగమధుయాదవ్ పాల్గొని స్వామి(పీర్లను) వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, పాణ్యం యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌గౌడ్, నందికొట్కూరు ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సాయికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 8న వైసిపి నియోజకవర్గ స్థాయి సమావేశం

**తుగ్గలి, జూలై 6,ప్రభాతవార్త:**



ఈ నెల 8వ తేదీన పత్తికొండ పట్టణంలోని గోపాల్ ప్లాజాలో ఉదయం 10 గంటలకు వైయస్సార్సిపి నియోజకవర్గ స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అధ్యక్షతన జరుగుతుందని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు జిట్లా నగేష్‌యాదవ్ , మండల వైసిపి కన్వీనర్ గోపాలరెడ్డి తెలిపారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వి.మోహన్‌రెడ్డి, కర్నూలు పార్లమెంట్ అబ్జర్వర్ గంగుల ప్రభాకర్‌రెడ్డి హాజరు అవుతున్నట్లు వారు తెలిపారు. కావున వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

# ఘనంగా మొహర్రం పండగ

**– భక్తుల కోలాహలం మధ్య యేటికి బయలుదేరిన పీర్లు – అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**గడివేముల, జూలై06, ప్రభాతవార్త;**



త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే మొహర్రం పండగను గడివేముల మండలవ్యాప్తంగా ఆదివారంనాడు ఘనంగా జరిగింది. మండలకేంద్రమైన గడివేము లలోని హుస్సేన్ హసనన్‌పీర్లు యేటికి వెళ్లాయి. గ్రామంలోని ప్రజలందరూ పీర్ల చావిడి వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం పీర్లను ఊరేగింపుగా బొల్లవరం రస్తాలోని మద్దిలేరువాగుకు నిమజ్జనంకు బయలుదేరారు. మేళతాళాల నడుమ పీర్లను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ ఊరేగింపు చేస్తుండగా భక్తులు లేవడాలను విసిరారు. అలాగే శనివారం రాత్రి నిర్వహించిన పెద్ద సరిగెత్తులో గడివేముల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పీర్లను దర్శించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గడివేముల ఎస్ఐ సీసీ నాగార్జునరెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూనొసిస్ డే యాంటీ రేబీస్ వేయించాలి

**పత్తికొండ, జూలై 6,ప్రభాతవార్త:**

జూనోసిస్‌ను పెంచుకునే యజమానులు తప్పని సరిగా వ్యాక్సిన్ వేయించాలని దీంతో ఎలాంటి వ్యాధులు శోకవని డాక్టర్, పశువైధాధికారి డాక్టర్.లక్ష్మన్న శ్రీనువాసులు తెలిపారు. ఆదివారం స్తానిక పశు వైద్యశాలలో యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం నిర్వహించారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

**–చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధిః**



నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరి రక్షణలో భాగంగా పోలీస్ అధికారులు అన్నిపోలీస్‌స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షిటర్లకు,నేర చరిత్ర గలవారికి చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై అరాతీశారు. అసాంఘీక చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనరాదని, మీపై నిరంతరం నిఘా ఉంటుందని పోలీసుల మాటలు వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# వైభవంగా మొహారం వేడుకలు ..!

**: కుల మతాలకతీతంగా వేడుకలు జరుపుకున్న ప్రజలు.. : తెల్లవారుజామునుండే పీర్ల దేవుళ్లను చూడడానికిభారీగా తరలివచ్చిన జనం.. : పీర్ల దేవుళ్లను దర్శించుకున్నా రాజకీయ పార్టీ నాయకులు ..**

**పెద్దకడబూరు, జూలై 6, ప్రభాతవార్త :**



పెద్దకడబూరు మండలంలో ఆయా గ్రామాల్లో ప్రజలు మొహారం వేడుకలను ఆదివారం కులమతాల కతీతంగా వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలో పీకలబెట్ట గవిగట్టు పులికనుమ బసలదొడ్డి చిన్నతుంబలం నౌలేకల్ పెద్దకడబూరు జాలవాడి కంభళదిన్నె హెచ్ మరవని దొడ్డి మేకల కంబదహాల్ తదితర గ్రామాల్లో గ్రామ ప్రజలు తమ అభిమాన పీర్ల దేవుళ్లను చూడ్డానికి తెల్లవారుజాము నుండే ప్రధాన రోడ్లపైకి వ తరలివచ్చారు. మసీదుల దగ్గర ఏర్పాటుచేసిన అగ్ని నిప్పులపై దేవుళ్ళు నడిచి వెళ్లారు వారి వెంట భక్తులు కూడా నడిచి భక్తిని చాటుకున్నారు. పీకలపెట్ట గ్రామంలో జుబేర్ తాత అలాయ్ గుంతలో వేసి నిప్పులపై పై కూర్చొన్నారు. తమ అభిమాన దేవుళ్లకు భారీ పూలదండలు వేసి మొక్కలు తీర్చుకున్నారు. యువకులు ప్రత్యేక డ్రెస్సులు తో దేవుళ్ళ ముందు అలయ్ ఆడుతూ ఆకట్టుకున్నారు దేవుళ్ల ను ఊరేగింపు సమయంలో తప్పుళ్ల మోత మోగిస్తూ దేవుళ్లను ఏటికి సాగినంపారు. టిడిపి వైసిపి నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొని పీర్లదేవుళ్లను దర్శించుకున్నారు. ముచ్చిగిరి గ్రామంలో మొహారం వేడుకల్లో గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది మొహారం వేడుకల్లో ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గోనెగండ్ల ట్రాక్టర్ యూనియన్ కమిటీ సభ్యులు ఎకగ్రీవ ఎన్నిక

**గోనెగండ్ల, జూలై 6, ప్రభాతవార్త :**



గోనెగండ్ల ట్రాక్టర్ యూనియన్ కమిటీ సభ్యులు ఎన్నిక ఆదివారం ఎకగ్రీవం జరిగింది.ట్రాక్టర్ యూనియన్ నాయకులు సమావేశంమై కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.కమిటీ ప్రెసిడెంట్ గొల్ల శివన్న,ఉపాధ్యక్షుడుగా అమాలి వెంకటేష్,కార్యదర్శి గా రహంతుల్లా,సహాయకార్యదర్శిగా గొవిందు, కోశాధికారిగా మస్తాన్ ఎన్నికైన్నట్లు తెలిపారు.వారు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ 12వ మహాసభలను జయప్రదం చేయండి

**ఆస్పరి, జూలై 6, ప్రభాతవార్త :**



ఈ నెల 11న ఆలూరులో జరిగే 12వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలోని సిపిఐ కార్యా లయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో ఆలూరు పశ్చిమ ప్రాంతం తీవ్రంగా కరువు కాటకాలకు నిలయంగా మారిందని, సి.ఎం.చంద్రబాబు ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం జిల్లాకు తీవ్రంగా అన్యాయం చేసిందని మేము అధికారంలోకి వవచ్చిన వెంటనే వేతదావతి, గుండ్రువుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించచి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని అయితే బడ్జెట్‌లో నిధులు కేటాయిచకుండా మొండి చేయి ఊపి నిరాశపరిచారని ఆయన ఎద్దేవ చేశారు. జిల్లా మహాసభలో అనేక సమస్యలపై చర్చించడం జరుగుతుందని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, నాయకులు అంజినయ్య,, ఉరుకుందప్ప, శివన్న, రామాంజి, బడేసాబు, ఏఐవైఎఫ్ నాయకులు లక్ష్మన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**పత్తికొండ, జూలై 6, ప్రభాతవార్త :**



ఈ నెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియూసీ, సిఐటియు తాలుకా అధ్యక్షులు జి.నెట్టేకంఠయ్య, డి.గోపాల్ అధ్యక్షతన ఆదివారం స్తానిక చదువుల రామయ్య భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరయిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.రంగారెడ్డి మాట్లాడుతు కార్మీక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిరసనగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మీకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

# సీపీఐ 12వ మహాసభలను జయప్రదం చేయండి

**– సీపీఐ నాయకుల పిలుపు**

**దేవనకొండ, జూలై06, ప్రభాతవార్త;**



ఈనెల 11వ తేదీన ఆలూరు పట్టణంలో జరిగే సీపీఐ ఆలూరు నియోజకవర్గ 12వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి, మండల కార్యదర్శి ఎం.నరసారావులు అన్నారు. ఆదివారం దేవన కొండలో సీపీఐ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జిల్లాలో అత్యంత వెనకబడిన ప్రాంతం దేవనకొండ మండలమన్నారు. మండలంలో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. నిత్యం కరువు కాటకాలతో అల్లాడిపోతున్న ప్రజలు వలసలు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. వారి పిల్లల చదువులు ఆగమ్యగోచరంగా మారాయన్నారు. రైతులకు సాగునీటిని అందించి, ప్రజా సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. మహాసభలో పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు బజారి, రైతు సంఘం నాయకులు నగిరి శేఖర్, కోమేష్, మహేష్, రాజశేఖర్, వెంకటరాముడు, మధు, సుబ్బయ్య, శ్రీనివాసులుశెట్టి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ముసుగులో రాజకీయాలు చేయడం సబబు కాదు

**–జనసేన జిల్లా నాయకులు నాయకల్లు బాబ్జి**

**వెల్దుర్తి, జులై6, ప్రభాతవార్త:**



దళితుల ముసుగులో రాజకీయాలు చేయడం సబబు కాదని కర్నూలు జిల్లా జనసేన ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ దళితులను కేంద్రంగా చేసుకొని పార్టీలు రాజకీయాలు చేస్తున్నారని,ఇది ఏ పార్టీకి మంచిది కాదన్నారు.దళిత ఓట్లు మాత్రమే మీకు అవసరమా,దళితుల మనోభావాలు మీకు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు.దళిత సంఘాల నాయకులు ఖండించాలన్నారు.ఏదిఏమైనా ఏవరైనా సరే దళితులను అవమానపరిస్తే చూస్తు ఊరుకోమన్నారు.వారికి తగిన మూల్యం చెల్లిస్తామన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి

**బండిఆత్మకూరు, జూలై 6, ప్రభాతవార్తః**



మండలంలోని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన శ్రీగంగా ఉమా సమేత ఓంకారసిద్దేశ్వరస్వామి నందు ఆదివారం తొలి ఏకాదశి ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అషాడ శుద్ద ఏకాదశి సందర ్బంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో నాగప్రసాద్ స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ పండితులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విత్తన, ఎరువులు అమ్మితే ఫిర్యాదు చేయండి

**– ఏఓ రవి**

**మద్దికెర, జూలై06, ప్రభాతవార్త;**



మద్దికెర మండలంలో ఖరీఫ్ సీజన్ పంట వేసిన రైతులకు సరిపడా ఎరువులు ప్రయివేట్ డీలర్లు, రైతుసేవా కేంద్రాలులలో సమకూర్చడమైనదని మండల వ్యవసాయ అధికారి రవి తెలిపారు. ఫర్టిలైజర్ షాపుల్లో ఏదైనా ఎరువులు, విత్తనాలు ఎమ్మార్పీ ధర కంటే అధికంగా అమ్మితే ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. విచారించి డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించి డీ పట్టా, ఇనాం, రీసర్వే అయిన గ్రామాల్లో ఎవరైనా అర్హులై ఉండి, జాబితాలో పేరు లేకపోతే సంబంధిత రైతుసేవా కేంద్రాల్లో అర్జీ ఇవ్వాలని సూచించారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**గడివేముల, జూలై06, ప్రభాతవార్త;**



మండలంలోని తిరుపాడు గ్రామంలో ఆదివారం ఇండస్ గుండె ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు ఏచసిన ఉచిత వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఇండస్ ఆసుపత్రి వైద్యులు మురళీకృష్ణ, రమేష్, తనూజ పాల్గొని రోగులను పరీక్షించి, మందులను అందిం చారు. ఈ కార్యక్రమంలో బొమ్మన నరసింహా రెడ్డి, వెంకటశివుడు (ఆర్ఎంపీ) పాల్గొన్నారు. గ్రామంలోని చాలామంది ప్రజలు గుండెకు సంబంధించిన ఈసీజీ, గుండె స్కాన్, బీపీ, షుగర్, అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయించి, ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇండస్ఆసుపత్రి వారికి గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# తుంగభద్ర నదీ ప్రవాహాన్ని పరిశీలించిన సీఐ



**మంత్రాలయం, జూలై06, ప్రభాతవార్త ;**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలోని తుంగభద్ర ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులు ఆదివారం నదీ ప్రవాహాన్ని పరిశీలించారు. తుంగభద్ర నది సమీపానికి భక్తులు ఎవరూ వెళ్లకూడదని సీఐ సూచించారు. పోలీసు సిబ్బంది, శ్రీమఠం సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం నదీ సమీపంలో పర్యవేక్షణ ఉండాలన్నారు. భక్తులు పుణ్యస్నాఆలు నదిలో చేయకూడదన్నారు. వృద్ధులు, పిల్లలు చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు.

# 11వ వార్డులో కొనసాగుతున్న సుపరిపాలన తొలి అడుగు

**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం**

**: ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరణ**

**ఆత్మకూరు, జూలై06, ప్రభాతవార్త :**



రా ష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా నాత్మకంగా అసెంబ్లీ స్థానాలలో ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సుపరిపాలన తొలి అడుగు అంటూ కొనసాగిస్తున్న కార్యక్రమం ఆదివారం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో 11వ వార్డులో బూత్ కన్వీనరు పిరోజ్, అమ్రుల్లా, నబిరసూల్ ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలపై ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ములు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో పట్టణంలోని 11వ వార్డులో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అమలు చేసి తల్లికి వందనం కార్య క్రమంతో ప్రతి కుటుంబానికి అందే విదంగా సంక్షేమ పథకాలు వస్తున్నాయని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి ఎంఎల్ఏ బుడ్డాతోనే సాధ్యమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో విద్యా, సంక్షేమం, అభివృద్ధితో పాటు పట్టణ ప్రజలకు కావాల్సి న సదుపాయాలు కలి ్పంచి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించే విదంగా చొరవ తీసుకుంటామన్నారు. ఏడాది పాలనలో సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు నియోజకవర్గ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గద్దెనెక్కిన పాలకవర్గాలు .. ప్రజా పాలనను విస్మరించాయి

- వేదవతి,గుండ్రెవుల ప్రాజెక్టులను గాలికొదిలిన కూటమి ప్రభుత్వం - నిత్యం రక్తమోడుతున్న కోడుమూరు రహదారికి మోక్షం లేదు - ఏడాది తరువాత ప్రజలకు దర్శనమిస్తున్న ప్రజాప్రతినిధులు - మహాసభల్లో గాడితప్పిన పాలనపై కన్నెరజేసిన సిపిఐ నేతలు

**కోడుమూరు,జులై 6, ప్రభాతవార్త ః** ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని శుష్క వాగ్దానాలు కురిపిస్తూ.. కుంటి సాకులతో వల్లించు కుంటూ గద్దెనిక్కిన పాలకవర్గాలు ప్రజా పాలనను విస్మరించాయని జిల్లా సిపిఐ కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. ఆదివారం కోడుమూరులో తాలుకా సిపిఐ మహాసభలు జరిగాయి. జరిగిన సభకు మండల కార్యదర్శి హమాలిరాజు అధ్యక్షత వహించగా జిల్లా సిపిఐ నాయకులు ఆవుల శేఖర్,మున్నెప్పలు హాజ రయ్యారు. అనంతరం జరిగిన మహాసభల్లో సిపిఐ పార్టీ నేతలు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. రాష్ట్రంలో ఏడాది కూటమి ప్రభుత్వం పాలన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలన సంబరాలతో ప్రజలను,రైతులను,ప్రాంతాల అబి వృద్ధిని దాటవేస్తూ మభ్యపెట్టుతున్నారన్నారు. ఇవే గాక ఎన్నికల ముందు తుంగభద్ర దిగువ కాలువ ప్రాంతంలోని చివరి ఆయకట్టు భూములకు సాగు నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ ప్రాంతంలో సాగు నీటి వనరులు పెంచేందుకు వేదవతి రిజర్వాయర్, గుండ్రెవుల ప్రాజెక్టుల నిర్మా




ణాలు చేపడుతామని ఇచ్చిన వాగ్దానాలపై ఇంత వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నోరు మెదపడం లేదన్నారు. ఆ ప్రాజెక్టులకు గత ఆరేళ్ల కిందటనే వాటికి శంఖు స్థాపనలు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి మరిచా రన్నారు. వీటిపై ఏడాది కాలంగా దాటుతున్నా.. ఎలాంటి ప్రస్తావన చేయడం లేదని కూటమి పాలనపై దుమ్మెత్తిపోశారు. ప్రతి రోజు అమరావతి నామాన్ని స్మరిస్తూ రాయలసీమలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని,రైతు ప్రయోజనాలను మరిచారని ఆందోళనవ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే కోడుమూరు నుంచి కర్నూలు వెళ్లే ప్రధాన రహదారిపై జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ఆ రహదారిపై నాలుగు లైన్ల మార్గాన్ని ఏర్పాటు చేయలేక పోవడం సిగ్గు చేటన్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలో ఉండే ప్రజా ప్రతినిధులు కూడా ఈ రహదారి గురించి పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. అంతే గాక ఇక్కడి ప్రజాప్రతినిధులంతా ఏడాది కాలం తరు వాత నేడు నిర్వహిస్తున్న ఇంటింటికీ టీడీపీ కార్య క్రమాలల్లో ప్రజలకు దర్శనమిస్తున్నారని విమర్శించారు. వారికి ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజలు, రైతులు, ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించడం లేద న్నారు. అందుకే ఎన్నికల ముందు కూటమి పార్టీలు ప్రజలకిచ్చిన హామీల సాధనకై ప్రజా పోరాటాలు చేసి వాటిని పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. ఆ దిశగా నేటి నుంచే గళం విప్పి రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిని సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ అనుబంధ సంస్థల ప్రతినిధులు బి.క్రిష్ణ,




శేషుకుమార్, జీపు రాముడు, మధు, గడ్డం నాగురాజు, దూళ్ల భాస్కర్, మహిళా నాయకురాలు సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కోడుమూరు సిపిఐ మహాసభల సంబరాలు ః** ఆదివారం స్థానిక తల్జాభవాని దేవాలయంలో జరిగిన తాలుకా సిపిఐ మహాసభలు విజయవంతం అయ్యాయి. ముందుగా స్థానిక ఇరిగేషన్ కార్యా లయం నుంచి ప్రధాన రహదారి గుండా సిపిఐ అనుబంధ సంస్థలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులంతా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టన నినాదాలు చేశారు. సిపిఐ పార్టీ జిందాబాద్ అనుకుంటూ నినాదాలతో.. ప్రజా నాట్యమండలి సభ్యుల విప్లవ గీతాలతో.. గజ్జల సవ్వడిలో చిందులు వేసుకుంటూ. అడుగడుగునా బాణ సంచాలు పేలుస్తూ రహదారి మార్గాలను ఎరుపు మయం.

## అనాధలకు తన వంతు సహాయంగా వివేకానంద ట్రస్ట్ భారత్ యూత్ అసోసియేషన్

**హోళగుంద, జూలై 6, ప్రభాతవార్త:** అనాధలకు తన వంతు సహాయంగా ప్రతినెల భారత్ యుత్ అసోసియేషన్ హోళగుంద వివేకా నంద ట్రస్ట్ ఆదోని సభ్యుల ఆధ్వర్యంలో కొంత మంది అనాధలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు ప్రతి నెల లాగా 42 వ నెల అనాధ వృద్ధ మహిళలకు, వికలాంగులకు, పంపిణీ చేపట్టినట్లు వారి పేర్కొన్నారు. మన సంపదలో కొంత డబ్బును ఈలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల కొంతమందికి అనాధలకు సహాయం అందుతుందన్నారు.



## అంగరంగవైభవంగా లాలుస్వామి ఊరేగింపు

- మతసామరస్యాన్ని చాటిన మొహరం వేడుకలు - రాష్ట్రం నలుమూల నుంచి లాలుస్వామి ఊరేగింపునకు వేలాదిగా తరలివచ్చిన హిందూముస్లిం సోదరులు - ఎలాంటి ఘర్షణలు జరుగకుండ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు

**చాగలమర్రి, జూలై 6, ప్రభాతవార్త:** చాగలమర్రిలో మొహర్రం పండుగ సందర్భంగా వెలసిన లాలుస్వామి పీరు ఊరేగింపు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపులో రాష్ట్రం నలుమూల నుంచి హిందూముస్లిం సోదరులు వేలాదిసంఖ్యలో పాల్గొని మతసామరస్యాన్ని చాటారు. స్థానిక చిన్న మకానంలో మొహరం పండుగ సందర్భంగా వెలసిన ప్రధాన పీరు లాలుస్వామిని ముందుగా



రెడ్డిగారు ప్రత్యేక ఫతేహాలు నిర్వహించిన అనంతరం ఖతీబులు స్వామిని ఎత్తుకుని చాగలమర్రి ప్రధాన రహదారుల గుండా భక్తులు గంధం చల్లుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. స్వామికి భక్తులు అడుగడుగునా చొంగరొట్టెలతో ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. ఊరేగింపులో కమలాపురం స్వామి భక్తులు తాగునీటి సౌకర్యం కల్పించారు. లాలుస్వామి కమిటీ అధ్యక్షులు చక్రంబీడి అధినేత ముల్లాఇబ్రహీం, ముల్లారఫీ, ముల్లాకాదర్‌బాష, ముల్లాషఫీ, ముల్లాషంషీర్ పర్యవేక్షణలో ఈ కార్యయక్రమం సాగింది. ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్ ఆదేశాలమేరకు రూరల్ సిఐ మురళీధర్‌రెడ్డి, ఎస్ఐ సురేష్‌రెడ్డిలు గట్టి పోలీసుబందోబస్తు ఏర్పాటుచేశారు. కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకుని ప్రత్యేక ఫతేహాలు చేశారు.

## భూగోళ శాస్త్ర పరిశోధక బి అప్పన్న బేస్తకు డాక్టరేట్ ప్రధానం

**కర్నూలు విద్య, జూలై 6, ప్రభాతవార్తః** శ్రీవెంటేశ్వర విశ్వవిద్యాలయం భూగోళశాస్త్ర పరిశోధక విద్యార్థి బి అప్పన్నకు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు యూనివర్ సిటి పరీక్షల విభాగం నియంత్రణ అధికారి బి రాజమాణిక్యం తెలిపారు. కర్నూలు జిల్లా తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో భూమి నీటి వనరుల అభివృద్ధికి రిమోట్ సెన్సింగ్ జీఐఎస్ సాంకేతికతల ఉపయోగంతో సమగ్ర ప్రణాళిక రూపొందింపు అనే అంశంపై పరిశోధన డాక్టర్ వై సుజాత పర్యవేక్షణలో అప్పన్న తన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించినట్లు పేర్కొన్నారు. అంతేకాక ఇదివరలో ఆయన తుంగభద్ర నది దానియొక్క మార్ఫోమెట్రిక్ విశ్లేషణ నీటి నాణ్యత, భూగర్భ జిల్లాల సామర్థ్య ప్రాంతాల గుర్తింపు హంద్రినది పరివాహక ప్రాంత వర్షపాతం లక్షణాలు, భూగర్భజల పున: నింపుదల, పంట దట్టత, పంట వైవిద్యం అనే అంశాలపై అంతర్జాతీయ జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురించారన్నారు. పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణతకు గాను గోల్డ్‌మెడల్, అబ్దుల్ కలాం ప్రతిభా అవార్డు అందుకున్నారు. పిహెచ్‌డి పూర్తిచేయు టకు గాను భారత ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక విభాగం (డిపార్ట్‌మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి) డిఎస్‌టి ఇన్స్పైర్ ఫెలో షిఫ్‌ను పొందారని వారు ఈసంరద్భంగా బి అప్పన్నను కొనియాడారు.



## రోడ్డు భద్రత నియమావళిపై వేంపెంట గ్రామంలో అవగాహన

**పాములపాడు రూరల్, జూలై 6, ప్రభాతవార్తః** రోడ్డు భద్రత నియమాలపై వేంపెంట గ్రామంలో పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు ప్రజలకు అవగాహన కల్పించారు. తప్పనిసరిగా ప్రతి వ్యక్తి లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారుడు ఎలిమెంట్ ధరించాలని తెలిపారు. వాహనదారులు సీటుబెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయని ప్రమాదాలు జరిగితే నిండు ప్రాణాలు పోతాయని తెలిపారు. రహదారి సూత్రాలు పాటించినట్లయితే సురక్షితంగా ఇంటికి చేరుకోవచ్చని తెలిపారు. వాహనాల అర్సీ తప్పనిసరిగా వెంట పెట్టుకోవాలని లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ఆటో డ్రైవర్లు ఓవర్ లోడ్‌తో వెళ్లరాదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ జోసెఫ్, కానిస్టేబుల్ రసూల్, పవన్‌లు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలపై మహాధర్నాను జయప్రదం చేయండి

- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు



**కర్నూలు విద్య, జూలై 6, ప్రభాతవార్తః** రాష్ట్రవా ్యప్తంగా కేజి నుండి పిజి వరకు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జూలై 10న విజయవాడ ధర్నా చౌక్ నందు జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూలు నగరం రాయలసీమ విశ్వవిద్యాలయం ముందు ధర్నా గోడ పత్రికను విడుదల చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలం పూర్తి అయినా విద్యారంగ సమస్యలు అపరిస్కృతంగానే ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. జివో నం.77 వల్ల పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు పీజీ విద్యకు దూరమవుతున్నారన్నారు. మెడికల్ విద్యను ప్రైవేటీకరణ చేసే జీవో నం.107, 108ని రద్దుచేయాలన్నారు. నిరుద్యోగ భృతి అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారానికి జూలై 7న అన్ని జిల్లా కేంద్రాల్లో, జూలై 10న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నాయకులు సిద్దు, హానీఫ్,ప్రమోద్, జనార్ధన్, సూర్య, సన్నీ, ధను తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**హోళగుంద, జూలై 6, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన హుళగుంద తోపాటు మండల పరిధిలోని గే జ్జహళ్లి హెబ్బటం మార్లమడికి వందవాగిలి కొగిలతోట ఎల్లార్తి తదితర గ్రామాల్లో దళిత సోదరులు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా ఆదివారం స్థానిక పెట్రోల్ బంక్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కెంచప్ప మరియు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబెర్ చిదానందప్ప ఆధ్వర్యంలో బిజెపి కౌన్సిలింగ్ నెంబర్ చిదానందప్ప ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కెంచప్ప బహుజన టైమ్స్ ఎండి దుర్గాప్రసాద్లు మాట్లాడుతూబాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు. ఆయన 1908 ఏప్రిల్ 5న జన్మించి, 1986 జూలై 6న మరణించారు. ఆయన ఎక్కువ కాలం భారత కేంద్ర మంత్రివర్గంలో పనిచేశారు. జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లాలో జన్మించారు. ఆయన చిన్నతనంలోనే అంటరానితనం మరియు సామాజిక వివక్షను ఎదుర్కొన్నారు. 1935లో దళితుల సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు, రక్షణ, వ్యవసాయం, సమాచార మరియు ప్రసార శాఖలను నిర్వహించారు. సంఘ సంస్కర్తగా: జగ్జీవన్ రామ్ అంటరానితనం మరియు సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. దళితుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు. ఆయన 1981లో కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి, తన సొంత పార్టీని స్థాపించారు, దీని పేరు "కాంగ్రెస్ (యు)". జగ్జీవన్ రామ్ భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన వ్యక్తిగా గుర్తుండిపోయారు అని అన్నారు. ప్రతినిత్యం విలేకర్ చలపతి, ప్రజాశక్తి నాగరాజు, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు.



## కోడుమూరులో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**కోడుమూరు,జులై 6, ప్రభాతవార్త ః** స్వాతంత్ర్య సమరయోధుడు,దళితుల ఆశాజ్యోతి,భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 39 వర్ధంతి వేడుకలు ఆదివారం కోడుమూరు పట్టణంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎమ్మార్పిఎస్ నాయకులు, కార్యకర్తలు ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ నాయకులు ఆంధ్రయ్య మాట్లాడుతూ భారత దేశంలో అణగారిన కులాల సంక్షేమానికి బాబు జగ్జీజీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేమన్నారు. తన జీవితాన్ని దేశ సమగ్రతకు జాతి సమైక్యతకు ధారపోసిన ఆ మహానేత చూపిన ఆదర్శాల బాటన మనమంతా నడవాలన్నారు. ఎమ్మార్పిఎస్ నాయకులు కప్పట్రాళ్ల లక్ష్మన్న, దేవనకొండ ఈరన్న, వెంకట్రాముడు, ఇస్సాకు పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి!

**కర్నూలు, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు రీ.జగన్నాథంగారు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు కల్లూరు మండల తాసిల్దార్ గారి కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు నగర సహాయ కార్యదర్శ దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రీ.జగన్నాథంగారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ బిల్లులు దడ పుట్టిస్తున్నాయి అని స్మార్ట్ మీటర్లు బిగింపుతో అధికంగా బిల్లులు రావడం పై వినియోగదారులు ఆందోళన చెందుతున్నారని ఏడాది కాలంగా సీఎం చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై రూ.15.485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వవిధానాలను తీసుకోస్తున్నదని కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలనుమరచి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను మోసగించడమే. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకివస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో కూటమిప్రభుత్వము ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారని. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారని గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందని ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని లేకపోతే విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపడం దారుణంగా మోసగించడమేనని పెంచిన విద్యుత్ చార్జీల గురించి ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని ఈ ఆగ్రహానికి చంద్రబాబు నాయుడు గారు గురి కాకుండా ఉండాలంటే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం పడకుండాచూడాలని భారతకమ్యూనిస్టుపార్టీ సిపిఐ డిమాండ్ చేస్తున్నదని వారన్నారు. తనంతరం కల్లూరు తాసిల్దార్ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ శాఖ కార్యదర్శులు ఎన్ ఆంజనేయులు పి రవి కె మాధవి ఇమాంబి అబ్రహం బాబయ్య దొడ్డిపాడు మమ్మద్ హుస్సేన్ నూర్జహాన్ జానకమ్మ దాసరి మహేష్ బాబయ్య కృష్ణా నాయక్ రామాచారి తిక్కారెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి.

**కర్నూలు, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి :** లేబర్ కోడ్లను రద్దు చేయాలని,8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని 20 ప్రధాన డిమాండ్స్ తో కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన 2025 జులై.9 తేది జరుగు దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని నేడు కర్నూలు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ నగర కౌన్సిల్ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్ అధ్యక్షతన వహించారు ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునేప్ప హాజరయ్యారు, మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోనే తెలుగుదేశం జనసేన కుటుంబం అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి కార్మిక హక్కులను కాపాడుకోవడానికి జరగబోయే దేశవ్యాప్త ఈ సమ్మెను విజయవంతం చేయడానికి కర్నూలు జిల్లాలో జులై. 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక విజయవంతం చేయాలని. ఈ నెల 7వ తేదీన ఉదయం సి క్యాంప్ నుండి పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ 10 గంటలకు గంటలకు ఉద్యోగ కార్మిక సంఘల పెద్ద ఎత్తున ఉద్యోగులు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఏఐటియుసి, కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలతో కలిపి అన్ని నియోజకవర్గాలలో సదస్సులు నిర్వహించి అన్ని రంగాల కార్మికుల సంఘాల సమావేశాలు నిర్వహించి 9 తేది జరుగు దేశవ్యాప్త సమ్మెకు సమాయత్తం చేయడానికి బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నగర కార్యదర్శి కృష్ణారెడ్డి డిప్యూటీకాదర్శి రామాంజనేయులు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమీజాబి. భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు బీసీ రహిమాన్ నల్లన్న రేణుక. ఒత్తుల వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం రంగనాయకులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్లప్ప హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు హనుమన్న రాజు. మొదలగువారు పాల్గొన్నారు.





## దళితుల అభ్యున్నతికి కృషి చేసిన యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్..

**వందగల్లు(కోసిగి), జూలై 6, ప్రభాతవార్త:** దళితుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని ఎంఆర్‌పియస్ అధికార ప్రతినిధిమొండి నరసింహులు అన్నారు..ఆదివారం కోసిగి మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల ఆశాజ్యోతి, మాజీఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ దేశ సమగ్రతకు, జాతి సమైక్యతకు కృషి చేసి భారత రాజ్యాంగానికి కాపలాదారుడిగావ్యవహరించి అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు జగ్జీవన్‌రామ్ అని ఆయన సేవలను కొనియాడారు..అనంతరందేశానికి విశిష్ట సేవలు అందించిన జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న బిరుదు ప్రకటించి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు..ఈకార్యక్రమంలో ఎంఆర్‌పియస్ కార్యకర్తలు, గ్రామ దళితులు పాల్గొన్నారు.



## దేవరగట్టులో ప్రత్యేక పూజలు

**హోళగుంద, జూలై 6, ప్రభాతవార్త:** ఆదివారం సందర్భంగా దేవరగట్టు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సందర్భంగా శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ మహా మంగళహారతి అర్చకులు గిరిస్వామి మనోహర్ స్వామి పూజలు చేశారు దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ గిరి పైకెక్కారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదాన ఏర్పాటు చేశారు.



## జేశాప్ ఆళ్లగడ్డ నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడిగా ఎన్టీవి హుస్సేన్ బాషా



**ఆళ్లగడ్డ, జూలై 6, ప్రభాతవార్తః** జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) ఆళగడ్డ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా ఎన్‌టివి ఉశేన్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా బి10 శేఖర్, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాలలో ఉమ్మడి జిల్లా అర్గనైజింగ్‌సెక్రెటరీ 6టివి పంబ శ్యాంకుమార్ అధ్యక్షతన ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు బి మోహన్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిరంజీవి హాజరయి మాట్లాడుతూ ఆరోగ్యమే పరమావధికంగా జెశాప్ స్థాపించడం జరిగిందన్నారు. పాత్రికేయులు కూడ క్రీడల్లో పాలుపంచుకోవాలని వారు సూచించారు. అనంతరం నియోజకవర్గ కమిటీని ప్రకటించారు. గౌరవ సలహాదారుగా టివి9 బిసి తిరుపతి, పల్లె వెలుగు చెన్నకేశవ్వు, తేజ టివి శ్రీధర్, విశాలాంధ్ర నరసింహులు, ఉపాధ్యక్షుడు 99టివి పెర్మల్ అరుణ్, సహాయ కార్యదర్శి హెచ్‌ఎంటివి రమేష్, కోశాధికారి ఎ ఎం న్యూస్ రమణ, పార్వతీశం, ఇమ్మానియేలు, డిడి న్యూస్ బాష, విజన్ అమరావతి పెద్ద కాశీం, ఎంఎ న్యూస్ హానిఫ్‌బాష, ఐ న్యూస్ రవి, మీడియా నాడి అంజి, నందిపత్రిక సురేంద్ర,జయపాల్, బాష, సాయి సుదర్శన్‌లను ఎన్నుకున్నారు.

## రుద్రవరంలో జూనోసిస్‌డే వేడుకలు



**రుద్రవరం, జూలై 6, ప్రభాతవార్త:** రుద్రవరం పశువైద్యశాలలో ఆదివారం వరల్డ్ జూనోసిస్ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా పశువైద్యాధికారి డా.మనోరంజన్ ప్రతాప్ గ్రామంలోని పెంపుడు కుక్కలకు యాంటీ రేబీస్ టీకాలు వేయించారు.

## షార్ట్ సర్క్యూట్‌లో కార్పెంటరీ వర్క్‌షాపు దగ్ధం

**వెలుగోడు, జూలై 6, ప్రభాతవార్తః**



వెలుగోడు పట్టణ సిపి నగర్ కాలనీలో గత పది సంవత ్సరాలు బండిఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామానికిచెందిన జయరాజు కారె ్పటరీ వర్క్‌షాపు నిర్వహిస్తు జీవనం కొనసాగించేవాడు. శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో కరెంట్‌షాక్ సర్క్యూట్‌తో షాపు పూర్తిగా దగ్ధం అయింది. కార్పెంటరీ షాపులో నిల్వ ఉన్న సుమారు రూ.10 లక్షల టేకు కర్రలు, రూ.2 లక్షల విలువచేసే ఫర్నిచర్, రూ.3 లక్షల రూపాయల విలువచేసే యంత్రాలు దగ్ధం అయినట్లు బాధితుడు తెలిపారు. ఘటన స్థలానికి ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో చేరుకొని అగ్నిప్రమాదానికి సంబంధించిన కారణాలను పరిశీలించారు. అగి ్నప్రమాద ప్రాంతానికి ఫైర్ ఇంజన్ చేరుకొని సిబ ్బంది మంటలను అర్పారు. బాధితుడు తాను కష్టపడి జీవనం కొనసాగించే వాడినని తనకున్న సర్వం బూడిదపాలైందని ప్రభుత్వం సహాయం అందించి తనను ఆదుకోవాలని కోరారు. ఈ అగ్ని ప్రమాదానికి షెడ్డుకు మూడు పక్కల వున్న గోడలు కూడ పూర్తిగా అగ్నికి దెబ్బతిన్నాయి.



## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై06, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించ బడుతోంది. భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.



## కలుగోట్లలో శాఖాహార ర్యాలీ

**వెల్దుర్తి, జులై6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలుగోట్ల గ్రామంలో స్థానిక పిరమిడ్ మాస్టర్లు సరస్వతి,వెంకటరాముడుల ఆధ్వర్యంలో శాఖాహార ర్యాలీ ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి,వెంకటరాముడు మాట్లాడుతూ మాంసహారం తినడంతో శరీరంలో విషపూరితమైన రసాయానాలు విడుదల అవుతాయన్నారు.గాంధీ మార్గం అహింసామార్గం, అంబేద్కర్ ఆశయం అహింస, రాముడు, క్రష్ణుడు, బుద్ధుడు, పత్రీజీ తదితర ఋషులు సైతం శాఖాహార జీవితం గడపాలని పిలుపునిచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి ,పద్మ జ్యోతి, శైలజ, లావణ్య, గోపాల్‌రెడ్డి, తిరుపతయ్య, నరసింహులు, మౌనిక, సంధ్య, శైలజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ మీట్.. సక్సెస్ చేయండి

**: విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం**




**కర్నూలు, జూలై 06, ప్రభాతవార్త :**

విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు గాను ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని సక్సెస్ ఫుల్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆదేశించారు. జూలై 10 వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశపు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము 2.0 కి సంబంధించి నియోజక వర్గ, మండల స్పెషల్ అధికారులతో, ఎంపిడిఓ లతో, మండల విద్యాశాఖ అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదే విధంగా ఈ సంవత్సరం జూలై 10 వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశము ఘనంగా నిర్వహించాలన్నారు.. నిర్దేశించిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయాలన్నారు... విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి, కార్యక్రమానికి ఇంచార్జి మంత్రి, మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను,పూర్వ విద్యార్థులను ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... సంబంధిత పాఠశాల, కళాశాలల్లో ప్రతిభ సాధించిన వారు ఎవరైనా ఉంటే వారు, షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న వారు అలాంటి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు... పాఠశాలలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... అదే విధంగా మిడ్ డే మీల్స్ కి సంబంధించి జోన్ 4 కి ఒక ప్రత్యేకమైన మెనూ ను కేటాయించడం జరిగిందని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు. అందుకనుగుణంగా సరిపడినన్ని బియ్యం, ఇతర సరుకులు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్ఓను ఆదేశించారు.. తల్లి పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమం కింద లీప్ యాప్ లో విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారికి మొక్కలు అందచేసి తల్లి పేరు మీద మొక్కలు నాటించాలని కలెక్టర్ ఆదేశించారు.. డిఎఫ్ఓ, డ్వామా పిడి లతో సమన్వయం చేసుకొని మొక్కలను రవాణా చేయించుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.. ఇందుకు సంబంధించిన ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్ మాస్టర్ లకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు తెలిసేలా మండల స్థాయిలో ప్రెస్ కాన్ఫరెన్స్ లు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ, ఎంఈఓ లను ఆదేశించారు... సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్,డిఎఫ్ఓ శ్యామల, డివిఈఓ సుధీర్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అనురాధ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ తదితరులు పాల్గొన్నారు..

# పైశాచిక ప్రభుత్వ పాపమే అలగనూరుకు శాపం- మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి నీటి విడుదల**



**జూపాడుబంగ్లా, జూలై 6 ప్రభాతవార్త**

రాయలసీమ ముఖద్వారమైన పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి ఆదివారం రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే జయసూర్యలు ఐదవ గేటు నుంచి కృష్ణాజలాలను దిగువకు విడుదల చేశారు. ముందుగా వారు ఐదవ గేట్ పంపు వద్ద పూజలు నిర్వహించిన అనంతరం స్విచ్ఆన్ చేసి రెండు వేల క్యూసెక్కుల నీటిని ఎస్ఆర్ఎంసి కాల్వకు వదిలారు. అనంతరం మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు జలహారతి ఇచ్చిన అనంతరం కృష్ణమ్మకు చీరె సారె సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు హెడ్‌రెగ్యు లేటర్ నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ 878 అడుగులుగా నమోదైందన్నారు. మహారాష్ట్ర,కర్నాటక రాష్ట్రాలలో కురిస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలం రిజ్వార్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుందన్నారు. గత యేడాది కంటే ఈ యేడాది 21 రోజులు ముందుగానే హెడ్‌రెగ్యులేటర్ నీటిని విడుదల చేసి రైతులకు సాగు నీరును అందించడం జరిగిందన్నారు. రాయలసీమ జిల్లాలో జూన్, జూలై నెలలో వర్షాలు తక్కువగానే కురిసాయన్నారు. రైతులకు సకాలంలో నీటిని అందిస్తున్నామన్నారు. అయితే రైతులు నీటి వృజా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో బానకచెర్ల హెడ్‌రెగ్యులేటర్ నుంచి తెలుగు గంగ, ఎస్ఆర్‌బిసిలకు నీటిని విడుదల చేస్తామన్నారు. అదే విధంగా గోరుకల్లు రిజ్వాయర్ నుంచి కూడా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. గత పైశాచిక ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం పాపమే అలగనూర్ రిజ్వాయర్‌కు కింద ఆయకట్టు రైతులకు శాపంగా మారిందన్నారు. అప్పట్లో అలగనూరు గండి మర్మత్తు పనులకు రూ.30 కోట్లు ఖర్చుపెట్టింటే పనులు పూర్తి అయ్యేదన్నారు. వైసీపి పాలకుల నిర్లక్ష్యంతో నేడు రూ. 100 కోట్లకు చేరిందన్నారు. ఏదిఏమైన అలగనూరు పనులు పూర్తి చేయాల్సిన భాద్యత తమ ప్రభుత్వానిదేని, ఇందుకోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె నిర్మలమ్మ, ఎస్ఈ రెడ్డి శేఖర్‌రెడ్డి, ఈఈ నాగేంద్ర కుమార్, డిఈలు సుబ్రమణ్యం రెడ్డి, రఘురామి రెడ్డి, పాండురంగా రెడ్డి, తహాశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ , ఎంపిడిఓ గోపిక కృష్ణ ,ఏఈలు విష్ణువర్ధన్ రెడ్డి,తిమ్మారెడ్డి, జగదీష్, శంకరయ్య, బిఎస్ఎన్ఎల్ సలహా కమీటి మెంబర్ కుర్వ రమేష్, మార్కెట్ యార్డు చెర్మెన్ వీరం ప్రసాదరెడ్డి, రాష్ట్ర యాదవ్ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, మాంద్ర సురేంద్రనాదజ రెడ్డి, టిడిపి పరిశీలకులు దేవుల్ల మురళి,నందికొట్కూరు మున్సిపల్ చైర్మెన్ దాసి సుదాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి, దక్షిణ మద్య రైల్వే జోనల్ బోర్డు సభ్యులు నాగేశ్వర రావు, టిడిపి నాయకులు పోతుల రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విజిబుల్ పోలీసింగ్ వాహనాల తనిఖీ

**: గ్రామాలలో పోలీసుల పర్యటన**



**కర్నూలు, జూలై 06, ప్రభాతవార్త :**

ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ఆదివారం జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్, మరియు ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి అవగాహన చేస్తున్నారు.అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. గొడవలకు దూరంగా ఉండాలని, పేకాట , సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, బాల్యవివాహాలు, సీ సీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పై అవగాహన చేశారు. గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల గురించి ప్రజలకు వివరించారు . అదేవిధంగా ఎవరైనా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.

# శ్రీశైలం డ్యాంకు శరవేగంగా పెరుగుతున్న.. నీటిమట్టం..!

**శ్రీశైలంప్రాజెక్టు, జులై06, ప్రభాతవార్త**

శ్రీశైలం డ్యాంకు నీటినిల్వలు శరవేగంగా పెరుగుతున్నాయి. వరద నీటిపోటుతో జలాశయం తొనికిసులాడుతుంది. రోజురోజుకు నీటి పరిమాణం ఊపందుకుంటుంది. ఎగువ జలాశయాల నీటి ప్రవాహం పెరిగి దిగువకు నీటిని విడుదల చేయడం జరుగుతుంది. జూరాల ప్రాజెక్టు గేట్ల గుండా 79,920 క్యూసెక్యుల నీరు, విద్యుత్ ఉత్పత్తి గుండా 29,296 క్యూసెక్యుల నీరు, సుకేంసుల నుండి 67,218 క్యూసెక్యుల నీరు మొత్తం 1,76,434 క్యూసెక్యుల నీరు ఇన్ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం ఆదివారంనాడు సాయంత్రం 6గంటల సమయానికి 879.30 అడుగులుగా ఉండగా నీటి నిల్వసామర్థ్యం 184.2774 టియంసిల నీరు నిల్వగా ఉంది. శ్రీశైలం రెండు విద్యుత్ కేంద్రాలు ఉత్పత్తి చేస్తు 31.57మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను గావించడం జరిగింది.



# బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్ నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు

**పాములపాడు రూరల్, జూలై 6, ప్రభాతవార్తః**



బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్ నుండి ఆదివారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలు పూజలు నిర్వహించి బటన్ నొక్కి క్రింది ప్రాంతానికి నీటిని విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు నుండి బనకచెర్ల రెగ్యులేటర్‌కు 6 వేల క్యూసెక్కుల నీరు చేరుకోగా తెలుగుగంగ కాల్వకు 5 వేల క్యూసెక్కుల నీటిని ఎస్కేపి ఛానల్‌కు 1000 క్యూసెక్కల నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రైతులకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. తెలుగుగంగ కాల్వకు నీటిని విడుదల చేయడం ద్వారా సాగునీరు, తాగునీరు అందుతాయన్నారు. రైతు అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ నాగేంద్రకుమార్, డిఈ నాగేష్, ఏఈలు దేవేంద్ర, విశ్వనాధ్, మధు, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి టిడిపి నాయకులు హరినాధ్‌రెడ్డి, రామలింగేశ్వర్‌రెడ్డి, గోవిందు, వెంకటేశ్వర్‌రెడ్డి, మధుసూధన్‌రావు, భాస్కర్‌రెడ్డి, లక్షికాంతరెడ్డి, లింగేష్ గౌడ్, రాజశేఖర్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# పేషెంట్లపై దురుసుగా ప్రవర్తిస్తున్న సంజీవ క్లినిక్ హాస్పిటల్ సిబ్బంది

**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధిః**



పద్మావతినగర్‌లోని ప్రముఖ సంజీవ క్లినిక్ హాస్పిటల్ సిబ్బంది పేషెంట్లపై దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు పెరాలసిస్ పేషెంట్లు అరోపిస్తున్నారు. పెరాలసిస్ పేషెంటుకు అత్యవసరంగా చికిత్స అందించకుండా డాక్టర్ మల్లిఖార్జునరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తునా న్నరని పెరాలసిస్ పేషెంట్లు వాపోతున్నారు. గంటల కొద్దివేచి ఉండలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పెరాలసిస్ పేషెంట్లు పేర్కొంటున్నారు. డాక్టర్ మరియు సిబ్బంది నిర్లక్ష్యపు సమాధానాలతో పేషెంట్ల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ నిర్వాహకంపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేషెంటు తరుపు బంధువులు తెలిపారు.

# గుర్రాల పేటలో మట్టి కుప్పలు.. చెత్తా చెదారం

**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధిః**



గుర్రాలపేటలో మట్టి కుప్పలు..చెత్త చెదారం ఇలా ఉంటే రోగాలు రావా అంటున్న ప్రజలు కె,ఎస్,కె న్యూస్‌కు స్పందించిన అధికారులు కొన్ని ప్రాంతాల్లో కాల్వల్లో పూడికలు తొలగించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంత ప్రజలు తెలుగుదేశం యువ నాయకుడు ఎన్ఎండి ఫిరోజ్ దృష్టికి వెళ్లడంతో అధికారులకు ఫోన్ చేయడంతో ఆదివారం ఆప్రాంతంలో అధికారులు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కాల్వల్లో పూడికలు తొలగించారు. ఆప్రాంత సమీపంలో కాల్వల పక్కన గతంలో తీసిన పూడికల మట్టి, చెత్త చెదారం తొలగించాలని కోరుతున్నారు. పండుగ పూట దుర్వాసన వస్తుందని తెలపడంతో సాయంత్రంలోపు మట్టి కుప్పలు తొలగిసా మని నేతలు, అధికారులు పేర్కొంటున్నారు. సమస్య వచ్చిన వెంటనే స్పందిస్తున్న ఫిరోజ్ భాయికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.

# రోడ్డును బాగు చేయండి మహాప్రభో



**తుగ్గలి, జూలై 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మారెళ్ళ నుండి నల్లగుండ్ల గ్రామానికి వెళ్ళే రహదారిని బాగగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డిప్యూటి సి.ఎం.కేఈ కృష్ణమూర్తి చొరవతో తమ గ్రామానికి తారురోడ్డు వేయడం జరిగిందన్నారు. అయితే తమ గ్రామాలకు వెళ్ళే రోడ్డు పూర్తిగా దెబ్బతింటున్న గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యంతో పట్టించుకోక పోవడంతో నాడు వేసిన రోడ్డు పూర్తిగా ధ్వంసమై కంకర రాళ్ళుతేలి వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తున్నదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పేరుతో తలపెట్టిన పాదయాత్రను ఈ మార్గం గుండావెళ్ళడం జరిగిందని వారు గుర్తు చేశారు. మారెళ్ళ-నల్లగుండ్ల వెళ్ళే రహదారి పూర్తిగా దెబ్బతిందని స్తానిక ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్‌కు దృష్టిసారించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామాల ప్రజల కోరారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**– గాయపడిన వ్యక్తిని తన కాన్వాయ్‌లో ఆసుపత్రికి తరలింపు**

**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధిః**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు మరియ భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం బనగానపల్లె నుండి కర్నూలు వైపు ఓ కార్యక్రమం నిమిత్తం పోతిరెడ్డిపాడు జలాశయం నీటిని దిగువకు నీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని వెళ్తున్న క్రమంలో పాణ్యం-కర్నూలు జాతీయ రహదారిపై ఓర్లకల్లు సమీపాన యాక్సిండెంట్‌లో గాయపడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తిని మంత్రి గమనించారు. వెంటనే కాన్వాయ్‌ని అపిన మంత్రి ఘటనస్థలానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి పరిస్థితిని గమనించి వెంటనే తన కాన్వాయ్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వయంగా ప్రభుత్వాసుపత్రి డాక్టర్లకు ఫోన్‌చేసి బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని అదేశించారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మానవత్వం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# పద్మరాజ చెరువుకు.. అభివృద్ధి కళ..!

**: ఇందిరేశ్వరం గ్రామంలో చెరువులను అభివృద్ధి చేసే దిశగా నిధుల కేటాయింపు**
**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధి**
**: శ్రీపతిరావుపేట, వడ్లరామాపురం, ఇందిరేశ్వరం గ్రామాల పొలాలకు సాగునీరు**



**ఆత్మకూరు, జూలై06, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతన్నల శ్రేయోస్సు కోసం గ్రామీణ ప్రాంతాలలో మెట్టభూములకు తడి భూములుగా సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోని మైనర్ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిధులు కేటాయించి చెరువుల అభివృద్ధికి పాటుపడుతున్నారు. ఈనేపథ్యంలోనే శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో పద్మరాజా చెరువుకు అభివృద్ధితో కళ కళ లాడుతుంది. ఈ చెరువు ద్వారా ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారో ఎన్ని గ్రామాల రైతులు బాగుపడుతున్నారో ఈ చెరువు నిర్మాణం చేపట్టినప్పుడు ఎన్ని ఎకరాలు విస్తీర్ణం నీటి మునిగింది. అసలు ఈ చెరువు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఏ ప్రభుత్వంలో వీటిని పూర్తి చేశారు. అనే విషయాలను తెలుసుకుందాం 1986 సంవత్సరంలో మాజీ మంత్రి స్వర్గీయ నియోజకవర్గ ప్రజా నాయకుడు బుడ్డా వెంగళరెడ్డి సహకారంతో ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సొంపల్లె తిరుపమయ్య తన రాజకీయ 44 సంవత్సరాల జీవితంలో రైతుల శ్రేయోస్సు కోసం దాదాపు 1000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈ చెరువు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. బుడ్డా కుటుంబంలో మూడు తరాలుగా రాజకీయం చేసి టిడిపి పార్టీలో సీనియర్ నాయకులుగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 430 ఎకరాలు చెరువు నిర్మాణం కోసం నీట మునిగిన్నట్లు తెలసింది. ఈ చెరువు విస్తీర్ణం దాదాపు 3.3కి.మీట దూరం ఉంది. మాజీ మంత్రి స్వర్గీయ బుడ్డా వెంగళరెడ్డి సహకారంతో ఇందిరేశ్వర గ్రామంలో సర్పంచ్‌గా తమ రాజకీయ జీవితం ప్రారంభించడం జరిగింది. 1997లో మార్కెట్ యార్డు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి రైతులకు అన్ని విదాలుగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకరంతో ప్రత్యేక నిధులు చెరువుకు చేపించారు. పంట కాల్వలు, మెయిన్ కేనాల్స్, కట్టపై జంగిల్ క్లియరెన్సు చెరువుకు వెళ్లేందుకు దాదాపుగా 2.30కి.మీ మెయిన్ రోడ్డు పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. పద్మరాజ చెరువు ఇందిరేశ్వరం గ్రామంలో ఉండడంతో దాదాపు 3 గ్రామాల రైతుల పంట పొలాలకు సాగునీరు అందుతుంది. శ్రీపతిరావుపేట 300 ఎకరాలు, వడ్లరామాపురం 250, ఇందిరేశ్వరం 450 ఎకరాలకు ఈచెరువు ద్వారా సాగునీరు అందించడం జరుగుతుంది. పద్మరాజవాగుపైన నిర్మించిన ఈ చెరువును పద్మరాజ చెరువుగా ఆ గ్రామస్తులు పిలవడం విశేషం. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలకు రైతులకు త్రాగు, సాగునీరు అందించేందుకు పద్మరాజ చెరువు అభివృద్ధితో కళకళ లాడడంతో రైతన్నలు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వీధికుక్కల దాడిలో కృష్ణజింక మృతి

**– పశువైద్యాధికారితో పోస్టుమార్టం**

**రుద్రవరం, జూలై 6, ప్రభాతవార్త :**

ఆళ్లగడ్డ మండలంలోని బత్తలూరు గ్రామసమీపంలో మగకృష్ణ జింక మృతిచెందిందని రుద్రవరం అటవీక్షేత్రాధికారి ఎస్.ముర్తుజావలి ఆదివారం తెలిపారు. కృష్ణజింక మృతదేహానికి ఎర్రగుడిదిన్నె పశువైద్యాధికారి మనోరంజన్‌ప్రతాప్ పోస్టుమార్టం నిర్వహించారు. వీధికుక్కలు వెంబడించడంతో షాక్‌కు గురై చనిపోయిందని పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ నిర్ధారించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కళేబరం బూడిదయ్యేవరకు దహనం చేసినట్లు ముర్తుజావలి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాగ్‌సా్క్వడ్ ఎఫ్ఎస్ఓ మాబుఖాన్, రుద్రవరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం. కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.

**ఆదోని జులై 6 ప్రభాతవార్త :**



ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డులో ఎట్టకేలకు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమము నిర్వహించి ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి. మహిళల ఆత్మగౌరముకోసం కాలనీలో మరుగుదొడ్లలా సముదాయ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ నేను అమరావతి నగర్ వార్డులో ప్రజాస్వామ్య యుతంగా కౌన్సిలర్ గా గెలిచిన కూడా అప్పటి వైఎస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మరియు అమరావతి నగర్ లో ఉన్నటువంటి షాడో లీడర్ ఎర్రి స్వామి అనే వ్యక్తి నన్ను వార్డులోకి రాకుండా చేసి,వారి వ్యక్తిగత ప్రయోజనాలకోసం మమ్మల్ని అభివృద్ధి పనుల ప్రారంభానికి కూడా రానివ్వకపోవడతో ఈ వార్డు కౌన్సిలర్ గా గెలిచి మూడున్నర సంవత్సరాల అయిన ఇంతవరకు ఒక్క అభివృద్ధి పనికి కూడా హాజరు కాలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.. కౌన్సిలర్ గా నా వార్డు ప్రజలకు అందుబాటులో లేనందుకు నా అమరావతి నగర్ 35వ వార్డు ప్రజలందరూ మన్నించాలని కౌన్సిలర్ లలితమ్మ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి నేను ఎమ్మెల్యే అయిన తరువాత ఆదోని నియోజకవర్గములో అభివృద్ధి పరుగులు పెడుతోందని, స్పష్టంగా చెప్పగలనని ఎమ్మెల్యే తెలిపారు. అమరావతినగర్ కాలనీలో నలభై రోజుల కిందట బిజెపి పార్టీలో చేరికల కార్యక్రమానికి వచ్చినప్పుడు మహిళలంతా కూడా మాకు అత్యవసరంగా టాయిలెట్ల సమస్య ఎక్కువగా ఉందని వెంటనే పరిష్కారం చూపాలని కోరడం జరిగిందని అందుకే మున్సిపల్ అధికారులతో మాట్లాడి మహిళలకు అవసరం అయిన పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అలాగే నా నియోజకవర్గములో ఎవరికైనా సరే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసుకుందామంటే కూడా మంజూరు చేయిస్తామని, నియోజకవర్గ ప్రజలందరూ వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే పార్థసారథి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరమ్మ, వైస్ చైర్మన్ నరశింహులు, మున్సిపల్ ఇంజనీర్ చలపతిరెడ్డి, భువన చంద్రారెడ్డి, నాయకులు పరుశురాం , మహబూబ్ భాషా, నూర్జహాన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, మహమ్మద్, పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**నంద్యాల, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధిః**



నేడు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల డివిజన కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆర్జీదారులు తమ ధరఖాస్తులను జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అవసరం లేకుండా మీకోసం ఏపి.జివోవి.ఇన్‌లో అన్‌లైన్ ద్వారా కూడ సమర్పించవచ్చున్నారు.